News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :66 | ఖమ్మం | బుధవారం, ఏప్రిల్ 23, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఇంటర్‌లో 71.37% మంది పాస్

- తొలిసారిగా 70 శాతానికి పైగా నమోదు
- ఫస్టియర్‌లో 66.89% ఉత్తీర్ణత
- ఫలితాల్లో అమ్మాయిలదే హవా
- 80.12 శాతంతో ములుగు జిల్లా అగ్రస్థానం
- మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు



రాష్ట్రంలో ఇంటర్ పరీక్షల్లో 71.37 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. కరోనా ఏడాది(2021) కాకుండా తొలిసారిగా 70 శాతానికి పైగా ఉత్తీర్ణత నమోదైంది. అలాగే ప్రథమ సంవత్సరంలో 66.89 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

వివరాలు 2లో..

## జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడి.. 28 మంది టూరిస్టులు మృతి

- మరోసారి నెత్తురోడిన కశ్మీర్ లోయ
- ప్రఖ్యాత పర్యాటక కేంద్రంపై ఉగ్ర పంజా
- 28 మంది వరకు మృతి!

వివరాలు 2లో..




జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవాదులురె చ్చిపోయారు. అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో టూరిస్టులపై కాల్పు లు జరిపారు. టూరిస్ట్ స్పాట్ అయినబైసారన్ ప్రాంతంతో టూరిస్టులే లక్ష్యంగా టెర్రరిస్టులు విచక్షణారహిత కాల్పులు జరిగాపారు. ఈ కాల్పుల్లో 28 మంది టూరిస్టుల ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పహల్గా ఉగ్రదాడిని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. పౌరులే లక్ష్యంగా ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి అని ఒమర్ అబ్దుల్లా అన్నారు.ఇది ఉగ్రవాదుల పనే స్పష్టం చేశారు. మరోవైపు ప్రధాని మోదీ ఈ ఘటన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని హెూంమంత్రి అమిత్ షాకు ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో బైసారన్ టూరిస్టు ప్రాంతంలో ఉన్న పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులు జరిపారు. కాల్పుల్లో మృతిచెందిన టూరిస్టుల మృతదేహాలతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమయింది. కాల్పులు జరపొద్దని తమ వారిని విడిచిపెట్టాలని పలువురు టూరిస్టులు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## అలా రుణాలు ఇచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దు



- ఆకర్షణీయ ప్రకటనలతో రుణ యాప్‌ల నిర్వాహకులు ప్రజలను మోసం చేస్తున్నారని వెల్లడి
- రిజిస్ట్రేషన్ సమయంలో వ్యక్తిగత డేటాను సేకరిస్తున్నారన్న సజ్జనార్
- రుణం చెల్లించలేని వారి వ్యక్తిగత సమాచారంతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని వెల్లడి
- యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక కొందరు ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన
- వేధింపులకు గురైతే భయపడకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచన

వివరాలు 2లో..




# ఇంటర్‌లో 71.37% మంది పాస్

రాష్ట్రంలో ఇంటర్ పరీక్షల్లో 71.37 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. కరోనా ఏడాది(2021) కాకుండా తొలిసారిగా 70 శాతానికి పైగా ఉత్తీర్ణత నమోదైంది. అలాగే ప్రథమ సంవత్సరంలో 66.89 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. 2024తో పోలిస్తే తొలి ఏడాది ఉత్తీర్ణత 5.83 శాతం అధికంగా ఉంది. అబ్బాయిల కంటే అమ్మాయిల ఉత్తీర్ణత 13 నుంచి 14 శాతం అధికంగా ఉండటం గమనార్హం. మంగళవారం ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఫలితాలను విడుదల చేశారు. మొత్తంగా ఇంటర్ ఫలితాల్లో ములుగు జిల్లా(80.12%) అగ్రస్థానంలో, కామారెడ్డి జిల్లా(54.83%) చివరిస్థానంలో నిలిచాయి. మొదటి ఏడాదిలో మేడ్చల్ జిల్లా (77.59%) మొదటిస్థానం, మెదక్ జిల్లా(46.87%) ఆఖరుస్థానం దక్కించుకున్నాయి.
ఇంటర్ జనరల్‌తోపాటు ఒకేషనల్ కోర్సు ఫలితాలను కూడా కలుపుకొంటే మాత్రం మొత్తం ఉత్తీర్ణత 65.65 శాతమే అవుతోంది.



**భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలి**

ఫలితాల వెల్లడి సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉత్తీర్ణులైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేసి భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లడంతో ఆయన తరఫున అభినందనలు చెప్పేందుకు తాను వచ్చానన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు.

**నేటినుంచి సప్లిమెంటరీకి దరఖాస్తులు**

ఇంటర్ తప్పిన వారి కోసం మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఈ నెల 23 నుంచి 30 వరకు ఆ పరీక్షలతోపాటు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సప్లిమెంటరీలో పాసైతే రెగ్యులర్‌గా పాసైనట్లే పరిగణిస్తారని, ఒకసారి తప్పిన వారి జాబితాలో ఉండరని చెప్పారు. కార్యక్రమంలో సీజీజీ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే, పరీక్షల కంట్రోలర్ జయప్రద బాయి, సంయుక్త కార్యదర్శులు మోహన్, జ్యోత్స్నారాణి, భీమ్‌సింగ్ పాల్గొన్నారు.

**ఫలితాల ముఖ్యాంశాలు ఇవీ..**

రెగ్యులర్, ప్రైవేట్(ఒకసారి తప్పినవారు), ఒకేషనల్‌తో కలిపి 3,33,908 మంది ఇంటర్‌లో పాసయ్యారు. వారిలో 2.12 లక్షల మంది ఏ గ్రేడ్ (75%, ఆపై మార్కులు) సాధించారు. తొలి ఏడాదిలో 3.22 లక్షల మంది ఉత్తీర్ణులు కాగా వారిలో 2.07 లక్షల మందికి ఏ గ్రేడ్ వచ్చింది.
ఫస్టియర్‌లో నలుగురు, సెకండ్ ఇయర్‌లో ఆరుగురి ఫలితాలను విత్ హెల్డ్‌లో ఉంచారు.
అతితక్కువగా హెచ్ఈసీలో 46.26 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అత్యధికంగా ఎంపీసీలో 72.23 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

# జపాన్ పెట్టుబడులు.. రూ.12,062 కోట్లు

ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్‌లో పర్యటించిన తెలంగాణ రైజింగ్ బృందం పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. ఏడు రోజుల పర్యటనలో రూ.12,062 కోట్ల పెట్టుబడులు సాధించింది. వీటి ద్వారా తెలంగాణలో యువతకు దాదాపు 30,500 ఉద్యోగావకాశాలు లభించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.
జపాన్‌కు చెందిన మారుబెని కంపెనీ.. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. రూ.1,000 కోట్లు ప్రారంభ పెట్టుబడి పెట్టనుంది. మొత్తంగా రూ.5,000 కోట్ల పెట్టుబడులకు అంచనా వేసింది. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంస్థలతోనూ తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థలు రూ.10,500 కోట్ల పెట్టుబడులతో హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నాయి. తోషిబా ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టీటీడీఐ)తోనూ ఒప్పందం చేసుకోగా.. ఆ సంస్థ రూ.562 కోట్లతో రుద్రారంలో విద్యుత్ పరికరాలు, సామగ్రి తయారీ ఫ్యాక్టరీని నెలకొల్పనుంది. వీటి ద్వారా 30 వేల ఉద్యోగాలు లభించే అవకాశాలున్నాయి. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని 'టామ్ కామ్'తో టెర్న్, రాజ్ గ్రూప్‌లు చేసుకున్న ఒప్పందాల ఫలితంగా.. తెలంగాణకు చెందిన 500 మందికి జపాన్‌లో ఉద్యోగ నియామకాలకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం ఈ నెల 15న రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరు మీదుగా జపాన్ పర్యటనకు వెళ్లింది. 16న టోక్యో చేరుకుని.. 22 వరకూ పర్యటించింది. ఏడు రోజుల పర్యటనలో జపాన్ పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించింది. మురసాకి రివర్ మ్యూజియాన్ని, ఒసాకా రివర్ ఫ్రంట్‌ను సందర్శించింది. మంగళవారం హిరోషిమా ఉపగవర్నర్‌తో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించింది. ముఖ్యమంత్రి బృందం బుధవారం హైదరాబాద్‌కు చేరుకోనుంది. ఈ పర్యటనలో సీఎం వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ కె.రఘువీర్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులున్నారు.

**అద్భుత భవిష్యత్‌ను కలిసి నిర్మిద్దాం**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్ (రాష్ట్ర ప్రభుత్వం) ప్రతినిధులతో సమాలోచనలు చేసింది. తొలుత హిరోషిమా డిప్యూటీ గవర్నర్ మికా యోకోటాతో సమావేశమై.. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించింది. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉంది. కలిసి పనిచేద్దాం.. అద్భుత భవిష్యత్‌ను కలిసి నిర్మిద్దాం" అని ఆకాంక్షించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే అంశాలను ప్రతిపాదించారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగునీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజినీరింగ్, హిరోషిమా–తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ తదితర ప్రతిపాదనలను ప్రస్తావించారు.

**హిరోషిమా అసెంబ్లీ సందర్శన**

సీఎం బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్‌ను సందర్శించింది. తెలంగాణ బృందాన్ని అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, శాసనసభ్యులు ఘనంగా స్వాగతించారు. వారిని ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.."హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా.. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. దీని మాదిరిగానే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ" అని తెలిపారు. శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని హిరోషిమా ప్రభుత్వానికి మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. తర్వాత తెలంగాణ బృందం.. హిరోషిమా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమైంది. తర్వాత హిరోషిమాలోని గాంధీ మెమోరియల్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా ఇద్దరు తెలుగు విద్యార్థినులు హాసిని, హరిణి తాము గీసిన రేవంత్‌రెడ్డి చిత్రపటాలను ఆయనకు అందజేశారు. వారిద్దరూ 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని ఆలపించగా.. సీఎం అభినందించారు. అనంతరం హిరోషిమా శాంతి స్మారక ఉద్యానవనంలో రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పుష్పాంజలి ఘటించారు. అణుబాంబు దాడికి తట్టుకొని నగరంలో మిగిలిన ఏకైక నిర్మాణం డోమ్‌ను సందర్శించారు.

# అలా రుణాలు ఇచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దు

:రుణాలిచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన ట్వీట్ చేశారు. రుణ యాప్ నిర్వాహకులు ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రజలని ఏమారుస్తున్నారని పేర్కొన్నారు. లోన్ రిజిస్ట్రేషన్ పేరుతో ఫోన్ కాంటాక్టులు, గ్యాలరీ ఫొటోలు, ఇతర వివరాలను సేకరించి, రుణం చెల్లించలేని పరిస్థితులు వచ్చినప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేస్తూ వేధిస్తున్నారని తెలిపారు. దీంతో ఎంతోమంది మనోవేదనకు గురై ప్రాణాలు తీసుకుంటున్నారని
ఆందోళన వ్యక్తం చేశారు. లోన్ యాప్స్ నిర్వహకులు వేధింపులకు గురిచేస్తే భయపడవద్దని అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ కాల్ చేసి వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏం చేయలేమనే ఆందోళనకు గురికావొద్దని ధైర్యం చెప్పారు. ఇందుకు సంబంధించిన ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన ట్వీట్‌కు జతపరిచారు.

# చెన్నమనేని రమేశ్ పౌరసత్వం వ్యవహారంలో కొత్త ట్విస్ట్

: వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వం వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. చెన్నమనేని రమేశ్ భారత పౌరసత్వం కలిగి లేనప్పటికీ, తప్పుడు పత్రాలు సమర్పించి గతంలో ఎన్నికల్లో పోటీ చేశారని ఆరోపిస్తూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఈ ఫిర్యాదు అందజేశారు. చెన్నమనేని రమేశ్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. తన భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చెన్నమనేని రమేశ్ గతంలో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల కొట్టివేసింది. అంతేకాకుండా, ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న ఆది శ్రీనివాస్‌కు రూ. 25 లక్షలు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ (లీగల్ సర్వీసెస్ అథారిటీ)కి రూ. 5 లక్షలు కోర్టు ఖర్చుల కింద చెల్లించాలని రమేశ్‌ను హైకోర్టు ఆదేశించింది.
హైకోర్టు ఆదేశాల మేరకు, చెన్నమనేని రమేశ్ సోమవారం డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) రూపంలో ఈ మొత్తాలను ఆది శ్రీనివాస్‌కు, లీగల్ సర్వీసెస్ అథారిటీకి అందజేశారు. హైకోర్టులో చెన్నమనేని రమేశ్‌కు చుక్కెదురైన నేపథ్యంలో, ఆది శ్రీనివాస్ ఇప్పుడు డీజీపీకి ఫిర్యాదు చేయడం ఈ వివాదంలో తాజా పరిణామంగా మారింది.

## జగన్ చూసి రమ్మంటే ఇతడు కాల్చి వచ్చేవాడు

- మొదటి పేజి తరువాయి

నేడు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఆయనను విజయవాడకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అరెస్టుపై అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పందించారు. మంగళవారం ఉదయం టీవీలో ఈ వార్త చూసి సంతోషించానని ఆయన అన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పీఎస్సార్ ఆంజనేయులు ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అనేక అనైతిక కార్యక్రమాలకు పాల్పడ్డారని రఘురామ ఆరోపించారు. "జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చిన వ్యక్తి ఇతడు" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. నటి జెత్వానీ కేసుతో పాటు, తనపై జరిగిన దాడి కేసులో కూడా పీఎస్సార్ ఆంజనేయులు కీలక పాత్ర పోషించారని రఘురామ ఆరోపించారు. తనపై దాడి జరిగిన కేసులో పీఎస్సార్ ఆంజనేయులు ఏ2 (రెండో నిందితుడు)గా ఉన్నారని రఘురామ గుర్తుచేశారు. ఆయన అరెస్టుతో చాలా మంది తనకు ఫోన్ చేసి, తన కేసు పురోగతి గురించి అడుగుతున్నారని తెలిపారు. ఇదే కేసులో మరో ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ ప్రమేయం కూడా ఉందని, వీరిద్దరూ కలిసి తనపై దాడికి వ్యూహరచన చేశారని రఘురామ ఆరోపించారు. పీఎస్సార్ ఆంజనేయులును అరెస్టు చేసిన తరహాలోనే, తన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పీవీ సునీల్ కుమార్‌ను కూడా అరెస్టు చేస్తారా అని రఘురామ ప్రశ్నించారు. ఇప్పటివరకు సునీల్ కుమార్‌ను కనీసం విచారణకు కూడా పిలవలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తన కేసులో విచారణ చాలా నెమ్మదిగా (రోడ్డు రోలర్ వేగంతో) సాగుతోందని, విచారణ ఒకసారి వేగం పుంజుకుంటే ఆగదని తాను నమ్ముతున్నట్లు చెప్పారు.తనపై సుమోటో కేసు నమోదు చేసిన సునీల్ నాయక్ అనే వ్యక్తి బీహార్ నుంచి రావడానికి నిరాకరిస్తున్నాడని రఘురామ తెలిపారు. అలాగే, తన కేసులో వైద్య నివేదికలు తారుమారు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ ను ఇప్పటికే విచారిస్తున్నారని ఆయన వెల్లడించారు. పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టుతో తన కేసు విచారణ కూడా వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసిన జగన్

**అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా గుడివాడ అమర్నాథ్**

మరో వైపు, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను నియమిస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా కేకే రాజును నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

## ఏపీలో నేడు టెన్త్ రిజల్ట్స్

ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ రోజు (ఏప్రిల్ 23, బుధవారం) ఉదయం 10 గంటలకు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి ప్రకటన విడుదల చేశారు. టెన్త్ రెగ్యులర్‌తో పాటు ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షల ఫలితాలను కూడా విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.
విద్యార్థులు తమ ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://www.bse.ap.gov.in, https://apopenschool.ap.gov.in/ ద్వారా చెక్ చేసుకోవచ్చు. అలాగే మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009 ద్వారా కూడా తెలుసుకోవచ్చు.

## దాడి వెనుక ఉన్న వారిని వదిలి పెట్టేది లేదు

జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో జరి గిన ఉగ్రదాడిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. ఈ దాడిలో దాదాపు 20 మంది మరణించినట్టు తెలుస్తోంది.పహల్గాం దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపిన ప్రధాని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. దాడి వెనుక ఉన్న వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టే ప్రసక్తి లేదని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి దుష్ట అజెండా ఎప్పటికీ విజయవంతం కాదని అన్నారు. ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం అచంచలమైనదని, ఇలాంటి దాడుల వల్ల అది మరింత బలపడుతుందని అన్నారు.పర్యాటకులపై దాడి ఘటన తీవ్రంగా బాధించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని అన్నారు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఘటన గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించానని, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళుతున్నట్లు తెలిపారు.

## యా హబీబీ, యా హబీబీ....

కొత్త వక్ఫ్ చట్టంపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో జరిగిన వక్ఫ్ వ్యతిరేక సభలో పాల్గొన్న ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ సౌదీ అరేబియా పర్యటనను ప్రస్తావిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఓవైసీ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ సౌదీ అరేబియా పర్యటనకు వెళుతున్నారు. అక్కడ సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ను కలిసి 'యా హబీబీ, యా హబీబీ' (నా ప్రియ మిత్రమా) అంటూ ఆప్యాయంగా పలకరిస్తారు. కానీ ఇక్కడికి తిరిగి రాగానే, దుస్తులను బట్టి ముస్లింలను గుర్తించాలని ప్రజలకు పిలుపునిస్తారు" అంటూ విమర్శించారు. ముస్లిం దేశాలలో వక్ఫ్ అనేది లేదంటూ బీజేపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని ఓవైసీ కొట్టిపారేశారు. "ఫలానా ముస్లిం దేశంలో వక్ఫ్ లేదని పార్లమెంటులో బీజేపీ నేత ఒకరు అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీకి చెప్పాలనుకుంటున్నాను. మీ సౌదీ అరేబియా పర్యటనలో, మదీనా నగరం వక్ఫ్ భూమిపైనే నిర్మితమైందా అని అక్కడి యువరాజును అడగండి. అది రాచరికమైనా, ప్రజాస్వామ్య దేశమైనా.. ప్రతీ ముస్లిం దేశంలోనూ వక్ఫ్ వ్యవస్థ ఉంది" అని ఓవైసీ స్పష్టం చేశారు. "2013 వక్ఫ్ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. అధికారాల విభజన సిద్ధాంతం ప్రకారం న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు అన్నీ స్వతంత్రమైనవే. ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేసినా లేదా రాజ్యాంగంలోని ఏదైనా అధికరణాన్ని దుర్వినియోగం చేసినా, న్యాయవ్యవస్థ జోక్యం చేసుకుంటుంది. న్యాయ వ్యవస్థే లేకపోతే మరి మేం ఎక్కడికి వెళ్లాలి?" అని ప్రశ్నించారు. 'పార్లమెంటే సర్వోన్నతమైనది' అంటూ ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్ చేసిన వ్యాఖ్యలను ఓవైసీ మీడియా ఎదుట ప్రస్తావించారు. ఆయన పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ "అది ఆయన (ధన్‌ఖర్) పరిమిత అవగాహన. పార్లమెంట్ కచ్చితంగా సర్వోన్నతమైనది, స్వతంత్రమైనది. అదే సమయంలో న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు కూడా స్వతంత్రమైనవే. అందుకే అధికారాల విభజన అనేది మన రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగం. మీరు తప్పుడు చట్టాలు చేస్తే, రాజ్యాంగ అధికరణాలను దుర్వినియోగం చేస్తే, అప్పుడు న్యాయవ్యవస్థ కచ్చితంగా జోక్యం చేసుకుంటుంది" అని ఓవైసీ వివరించారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో సంచలన ఫలితాలు.....!

**ఇంటర్మీడియట్ ఫలితాలలో చరిత్ర సృష్టించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు....**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,**భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో సంచలన ఫలితాలు నమోదయ్యాయి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో లిటిల్ లవర్స్ విద్యార్థినీ విద్యార్థులు చరిత్ర సృష్టించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని మార్కులను సాధించారు. మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన పరీక్ష ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఎండి తబస్సుమ్ 993/1000 జి జ్యోత్న ప్రియ 993/1000 కొవ్వూరి జాహ్నవి ప్రియ 991/1000 మార్కులు సాధించి చరిత్ర సృష్టించగా బి మోక్షిత 990/1000 అదేవిధంగా బైపీసీ విభాగంలో బి గ్లోరీ 992 /1000 మార్కులతో సంచలనాలను సృష్టించగా మొదటి సంవత్సరం ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన భువన్ శ్రీ 468/470 ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకును కైవసం చేసుకోగా బైపీసీ విద్యార్థిని అయిన బిట్ల హాసిని 438/440 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనివిని ఎరగని స్థాయిలో మార్కులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను పలువురు విద్యావేత్తలు మేధావులు అభినందిస్తున్నారు.

ఉత్తమ విద్యా బోధన వ్యక్తిగత శ్రద్ధతోనే మంచి ఫలితాలు సాధ్యం....

విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబు....

అనుభవం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యాబోధనను అందించడమే కాకుండా ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ చూపడం వల్లనే రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల విద్యార్థులు సాధించగలిగారని ఆ సంస్థల డైరెక్టర్లు అయిన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబు లు స్పష్టం చేశారు. ఉత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో వారు మాట్లాడుతూ. గత నలభై ఏళ్ల నుండి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో సాధారణ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందించగలుగుతున్నామని అన్నారు. మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూనే శాస్త్రీయమైన పద్ధతిలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను చూపుతూ వారిలోని పరీక్ష భయాన్ని పోగొట్టేందుకు ప్రణాళిక బద్ధంగా రోజువారి పరీక్ష విధానాన్ని అవలంబిస్తూ వెనక పడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో విద్య బోధనను అందించడమే లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల యొక్క ప్రత్యేకత అని వారు స్పష్టం చేశారు. విశాలమైన తరగతి గదులు ఆహ్లాద కరమైన వాతావరణంలో ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థులకు వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృతి చేస్తూ విద్యాబోధన అందించడం వల్లనే ప్రతి సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అగ్రస్థానంలో నిలుస్తున్నారు అని అన్నారు. ఈ ఫలితాలతో తమపై బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తో కలిసి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రసాద్ బాబు రమేష్ బాబులు హామీ ఇచ్చారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. అదేవిధంగా ఇంతటి విజయానికి కృషిచేసిన కళాశాల అధ్యాపక బృందాన్ని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీరుద్దీన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా రూపొందించాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,**రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన మార్గదర్శకాలపై సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవో లు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు తమ మండలాల్లోని కార్యాచరణ రూపొందించుకొని ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లా స్థాయి కమిటీకి జాబితాలో అందించాలని ఆదేశించారు. బ్యాంకర్లు సమన్వయం తో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పుస్తకం, సదరం సర్టిఫికెట్ మరియు ఇతర దృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జనాభా ప్రాతిపదిక కలిగిన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, ఓకే గ్రామంలో ఒక యూనిట్కు ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆయా కార్పొరేషన్ల అధికారులు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో పాల్గొనాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ సంబంధిత యూనిట్ల స్థాపనకు ప్రజలకు అవగాహన కల్పించాలని, చేపల పెంపకం యూనిట్లను ఈ పథకం ద్వారా స్థాపించడం ద్వారా వారి యొక్క ఆర్థిక పురోగతి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా పాడి పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. యువ వికాసం అమలకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు మరియు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సు





- భూమి హక్కులు భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు
- స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**సీకే న్యూస్ ఏప్రిల్ 22 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

స్థానిక ధర్మసాగర్ గ్రామం సుస్మిత ఫంక్షన్ హాల్ లో ధర్మసాగర్ తాసిల్దార్ ఎమ్మార్వో సదానందం ఆధ్వర్యంలో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా విచ్చేసినారు, ప్రభుత్వ అధికారులు అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , ఆర్ డి ఓ రమేష్ రాథోడ్, పాల్గొన్నారు.

రైతుల నిర్దేశించి మాట్లాడుతూ ఆర్డిఓ రమేష్ రాథోడ్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, రి కోల్డ్ రైట్స్ 1948లో చట్టం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఆర్ ఓ ఆర్ చట్టం వచ్చినది. దానితోపాటు 1971 సంవత్సరంలో వన్ వే చట్టం 2020లో ధరణి బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టింది, 2025 సంవత్సరంలో భూభారతి చట్టంను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టంలో ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతూ ఉందని బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి తప్పులతడకక మారిందని, రైతులకు ఎటువంటి భూ సమస్యలు తీరలేదని ,ఈ భూభారతి చట్టం మీకు న్యాయం జరిగేటట్లు రైతులందరికీ భరోసాగా నిలుస్తుంది. పట్టా పాస్ బుక్కులు లేనటువంటి రైతులందరూ మేల్కోవాలని బి ఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరములు తెలంగాణను పరిపాలించింది , రైతులందరికీ కోలుకోలేని దెబ్బ తగిలిందని, అటువంటి ఏ ఒక్క ప్రతి సమస్య ఉన్న ఈ 2025 సంవత్సరంలో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం మీ కుటుంబాల అందరికీ మేలు కలిగింప చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పాలన, ప్రగతి బాట, ఇక మీ భూమి సమస్యలున్నటువంటి రైతు బిడ్డలు అందరూ ఎకరానికి 2005 రూపాయలు ఫీజు చెల్లించి భూభారతిలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, సమస్యలతో కూడుకున్నటువంటి వాటిని తాసిల్దార్ దృష్టికి, ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి గాని తీసుకువెళ్లినట్లయితే మీ రైతులందరికీ 30 రోజులలో తగు పరిష్కారం చూపెడతార. 2014 నుండి2020 వరకు ధరణి ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతమును అన్యాక్రాంతం చేసిందని అన్నారు.

కడియం శ్రీహరి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒకరి భూమి ఇంకొకరికి పట్టా చేసి, పాసు పాసు బుక్కులు ఇవ్వడం, అలా తెలంగాణ ప్రాంతపు రైతు బిడ్డలు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. ఇక అవి అన్నిటికీ చరమగీతం పాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అటువంటి అన్యాయపు సమస్యలు మటుమాయం చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధి విధానాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి అవకాశాన్ని మీరు మీ సమస్యల అప్లికేషన్ ఫామ్స్ మీ దగ్గరలో ఉన్న మండల రెవెన్యూ ఆఫీసర్ కు, ఆర్ డి ఓకి జిల్లా కలెక్టర్ కు సమర్పించినట్లయితే వాటిని వెంటనే పరిష్కారం చేయుటకు సర్వే మొదలుపెట్టి మీ భూమి వద్దకు అధికారులు వచ్చి ఎవరి నిజమైన పట్టాదారులు, భూమి ఎవరికి చెందాలి , ఆలోచన చేసి మీ భూ తగాదాలకు తుది ముగింపు మార్గాన్ని చూపెడతారు . ఇట్టి అవకాశంను తెలంగాణ ప్రాంత రైతుబిడ్డలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. సమావేశంలో రైతుల అభిప్రాయాలు ,సందేహాలు, సలహాలు, ముఖాముఖి చర్చ చేసి రైతులకు ఉండబడిన అపోహలకు సమాధానాలు తెలియపరుస్తూ మీరు ఎవరికి ప్రభుత్వ అధికారులకు డబ్బులు ఇవ్వకుండా మీ పనిని పూర్తి చేసుకోవాలని అన్నారు. ఏ ప్రభుత్వ అధికారి మిమ్మల్ని డబ్బులు అడిగిన వెంటనే ఆ విషయాన్ని నాకు తెలియపరచినట్లయితే అట్టి అధికారుల మీద తగు చర్యలు తీసుకుంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ధర్మసాగర్ తాసిల్దారు, ధర్మసాగర్ ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక.....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.
- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి.
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి.
- ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు.
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,**పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందు కు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.

గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.

ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.

వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.

ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జిం3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.

భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.

4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

ఈ సమావేశంలో పి డి హౌసింగ్ శంకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేటు దగ్గర మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా నిర్మించాలి.

**లింగరాజు పెళ్లి ప్రజల విన్నపం.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 22.**ఈరోజు నల్లగొండలో రైల్వే అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ నల్గొండ గారిని మర్యాదపూర్వకంగా కలిసి మన రైల్వే గేట్ దగ్గర ఉన్న మట్టి రోడ్డుని సిసి రోడ్డు వేయగలరని వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి వారు స్పందించి పని మరమ్మత్తులు వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలగోని నరసింహ, బొడిగె లింగస్వామి, ఎర్ర కుమార్, రాచమల్ల విజయకుమార్, గంగ దారి దేవేందర్, కాసుల నాగరాజు,గోపగోని నవీన్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 22 :** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు ) మండల అధ్యక్షుడు పనుమటి దామోదర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం భూ బారతి చట్టం అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కలెక్టర్ హనుమంత రావు ల కు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పలుసం మైసయ్య,యానాల సత్యనారాయణ రెడ్డి, గోలకొండ బాలరాజు నాగెల్లి వలి, బొడిగె మధుబాబు,పలుసం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం.

- సింగరేణి సిఎండి బలరాం ప్రేరణతో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అభినందనీయం.
- ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,**ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం ప్రజల్లో అవగాహన కల్పించడం దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించడం సముచితమని సింగరేణి ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో కొండాపురం సి ఎస్ పి రైల్వే సైడింగ్ ఆవరణలో సి ఎస్ పి ఇన్ చార్జ్ డీజీఎం వి మదన్ నాయక్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యం చేయడం ఫలితంగా మానవాళి ఎనలేని మూల్యాన్ని చెల్లించు కుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సందర్భం ఏదైనా ఎండి బలరాం స్ఫూర్తితో సివిల్ డిపార్ట్మెంట్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం స్ఫూర్తిదాయక కార్యక్రమం గా నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు. అదేవిధంగా పీవీ కాలనీ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారి ముఖ్య అతిథిగా వైద్యులతో కలిసి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సివిల్ సూపరైంటెంట్ ఇంజనీర్ పాత్రుడు, సింగరేణి వైద్యులు డాక్టర్ పి శేషగిరిరావు , డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్ ఇన్నయ్య, సివిల్ సూపర్వైజర్లు నవీన్ కుమార్, వత్సవాయి రవి వర్మ, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డి నాసర్ పాషా, కార్యక్రమ సమన్వయకర్త ఏ మంగీలాల్, రైల్వే కాంటాక్ట్ కార్మికులు యు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఏ ఉత్తర కుమారి, ఏ ఉమామహేశ్వరి, జి కాంతమ్మ, సిహెచ్ రేణుక సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 8వ వార్షికోత్సవవేడుక






**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండలానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు భువనగిరి పట్టణ కేంద్రంలోని మద్ది నర్సింహారెడ్డి గార్డెన్ లో జరిగిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 8 వ వార్షికోత్సవ మహాసభ లో పాల్గొన్నారు . ఆడపిల్ల అమ్మ ని కాపాడుకుందాం నినాదంతో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు . అనంతరం వార్షికోత్సవ మహాసభలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ మాట్లాడుతూ ఆర్ ఎం పి , పి ఎం పి ల గుర్తింపు కై పోరాటం తప్పదని అన్నారు . ప్రభుత్వం ఐ ఎం ఏ వారి మాటలు వినకుండా గ్రామీణ వైద్యులకు అండగా ప్రభుత్వం ఉండాలని కోరారు . టి ఎం సి దాడులను ఇప్పటికైనా ఆపాలని మీ దాడుల వలన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు భయభ్రాంతులకు గురై ఎవరైనా ప్రాణాలు కోల్పోతే అది టి ఎం సి , ఐ ఎం ఏ వారే మృతుని కుటుంబాలకు బాధ్యత వహించాలని హెచ్చరించారు . ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ వైద్యులను అక్కున చేర్చుకొని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , జిల్లా నాయకులు అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు అలెపు ప్రసాద్ , మండల ప్రచార కార్యదర్శులు మస్కు నరేందర్ , గుర్రం మల్లేష్ , సుశ్రుత గ్రామీణ వైద్యులు ఉపేందర్ , అచ్చయ్య , అత్రి , అశోక్ , శ్రీనివాస్ , ఎల్లారెడ్డి , దేవదాస్ , శ్రీనివాస్ , మచ్చగిరి , శ్యామ్ బాబు , శ్రవణ్ కుమార్ , నరేష్ , స్వామి , నాగరాజు , నరహరి , రాజు , రాజ్ కుమార్ , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు .

## ఈ నెల 27న తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు... జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -22:**తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు ఈ నెల 27 న (ఆదివారం)నాడు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 7వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా పత్రాల లీకేజీ వదంతులు నమ్మవద్దని, వదంతులు దృష్టికి వస్తే వెంటనే, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కి తెలియజేయాలని తెలిపారు. పరీక్షా హాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం ఈ దేశంలో చారిత్రక పరిణామం

- ఆర్.జనార్ధన్, సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**కమ్యునిస్టు పార్టీ పేరుతో సరికొత్త పార్లమెంటరీ పంథాను అనుసరిస్తున్న సీపీఐ(ఎం) విధానాలను ఎండగడుతూ, ఈ దేశ విప్లవోద్యమానికి కొత్త దారులు చూపిన చారిత్రక నిర్ణయం సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం అని సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.

ప్రపంచ ప్రప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు వ్లాదిమిర్ లెనిన్ 155వ జయంతి మరియు సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరులోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఎర్రజండాను పార్టీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ ఎగురవేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సభలో జనార్ధన్ మాట్లాడుతూ పార్లమెంటరీ పంథా ద్వారా ఈ దేశంలో ప్రజలకు ఉపయోగపడే ఏ విధమైన చర్యలు తీస్కోలేమని, ఆ పంథాను అనుసరించడం అంటే, ఈ దేశంలోని బూర్జువా, పెట్టుబడిదారీ, పాలక వర్గ పార్టీలకు ఊడిగం చేయడం తప్ప, దోపిడీ, పీడన, అణచివేతలకు గురవుతున్న ప్రజలకు అన్యాయం చేయడమే అని, సీపీఎం పార్టీతో తెగదెంపులు చేసుకొని ఈ దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాలను, ప్రత్యామ్నాయ వ్యవస్థను నిర్మాణం చేయాలని, దున్నే వానికే భూమి నినాదంతో నూతన ప్రజాస్వామిక విప్లవం సాధించాలని, అది దీర్ఘకాలిక సాయుధ ప్రజాయుద్ధ పంథా మార్గం ద్వారానే సాధ్యమవుతుందని, 1969 ఏప్రిల్ 22 నాడు సీపీఐ(ఎం-ఎల్) పార్టీగా అవతరించిందని, చారు మజుందార్, కానూసన్యాల్ నుండి నేటి వరకూ దున్నే వారికే భూమి నినాదంతో దేశంలో అనేక ప్రాంతాలలో ఎడతెరపి లేని భూపోరాటలు చేసి భూస్వాముల చెరలో ఉన్న లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టిందని, ఈ పోరాటంలో ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను, జీవితాలను అర్పించారని, వారి ఆశయమైన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం మార్క్సిజం,లెనినిజం, మావో ఆలోచన విధానంతో పోరాటాలు చేస్తున్న ఎం-ఎల్ గ్రూపులన్ని ఏకం కావాలని, ఈ దేశంలో విప్లవాన్ని నిర్మించడానికి విప్లవకారుల




ఐక్యత తక్షణ అవసరమని అన్నారు.

ప్రశ్నించే గొంతులను నిర్బంధంతో అణచివేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం, మేం హిందువుల కోసమే ఉన్నాం అని చెపుతూ ఈ దేశంలో 80 శాతం ఉన్న హిందువుల మీద ధరల భారం మోపుతూ ఆ హిందువులనే మోసం చేస్తోందని, కేంద్ర విచారణ సంస్థలను తమ చేతుల్లో పెట్టుకొని ప్రతిపక్ష నేతలను బెదిరిస్తూ వస్తున్న బీజేపీ, నేడు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన, ప్రశ్నించిన వారిని టార్గెట్ చేసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని,ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు జడ్జీలను సైతం లొంగదీసుకుంటుందని, మరో వైపు ఆపరేషన్ కగార్ పేరిట అడవుల్లోని ఖనిజ సంపదను అదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్లకు అప్పజెప్పడానికి ఆదివాసీలను నక్సలైట్ల పేరుతో కాల్చి చంపుతుందని, ఈ మారణకాండను ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు.

రష్యా లాంటి అతిపెద్ద దేశంలో కార్మిక,కర్షకులను ఏకం చేసి విప్లవాన్ని సాధించిన లెనిన్ నడిపిన వర్గ పోరాటా స్ఫూర్తితో ఈ దేశంలో దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,ప్రజా సంఘాల నాయకులు ఆర్.సీత,మామిడాల సోమయ్య, కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్, గడ్డం నాగరాజు,చిర బోయిన రాజయ్య,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, ఇక్కిరి శ్రీనివాస్, పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి,ఆర్. ఉదయ్, గడ్డం యాదగిరి,చిర బోయిన కొమురయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, తమ్మడి అంజయ్య,కుర్రి మార్కండేయ,గడ్డం మంకయ్య,వంగాల నర్సింహారెడ్డి, ఉచ్చంతల మల్లేష్, బూష శ్రీశైలం,తమ్మడి రమేష్,పంజాల మురళి, ఇరుగదిండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకగ్రత చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి.

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి. రాహుల్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ఏప్రిల్ 22,సీ కే న్యూస్** ప్రతి విద్యార్థిని ఏకాగ్రత కోల్పోకుండా తోటి స్నేహితులను మంచి వారితో స్నేహం చేసుకొని చదువు పట్ల మక్కువ చూపించి తాను అనుకున్నది సాధించే వరకు ప్రయత్నం చేస్తూనే ఉండి భవిష్యత్తు లో పై చదువులు చదివి జీవితాన్ని సార్థకత చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి. రాహుల్ అన్నారు.

మంగళవారం తన ఛాంబర్ లో అశ్వరావుపేట మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన వాసం గాయత్రి భద్రాచలంలోని (టి టి డబ్ల్యూ ఆర్ ఎస్ %డ% జూనియర్ కళాశాల) లో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివి, బీటెక్ గేట్ ఎంట్రెన్స్ రాసి 32 మార్కులతో ఉత్తీర్ణత పొంది, 8300 ర్యాంకు రావడంతో బీటెక్ (ఏఐ మరియు ఎంఎల్) సీట్ రావడం జరిగిందని, ప్రస్తుతం ఆ విద్యార్థిని గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ హైదరాబాదు నందు ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాదని, ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి 54,500/-రూపాయలు విలువగల ల్యాప్టాప్ ను అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులో అత్యుత్తమ



మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన ఆమెకు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు తల్లి లలిత సమక్షంలో ల్యాప్టాప్ ను అందించి, ఈ విద్యార్థినీ పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకుతో హైదరాబాద్ లో సీటు రావడానికి కృషిచేసిన తల్లిదండ్రులకు, కళాశాల ప్రిన్సిపాల్ లకు, అధ్యాపకులకు, మరియు విద్యార్థినికి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, విద్యార్థిని తల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న కంచన పెల్లి గ్రామం నాయకులు రైతులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 22 .** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అవగాహన సదస్సు ను మండల కేంద్రంలో నిర్వహించినారు.

ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, నకిరేకల్ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిపి మరియు జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని ప్రారంభించి, భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా, మరియు ధరణి చట్టానికి మరియు భూభారతి చట్టానికి ఈ రెండిటికి తేడాను ప్రజల కు అన్ని విధాలుగా వివరాలు తెలియజేసినారు. సదస్సులో పాల్గొన కొందరి రైతులతోటి కూడా మీడియా ద్వారా మాట్లాడించినారు, వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వోకు మంత్రిగారు సభాముఖంగా తెలిపినారు,

ఈ కార్యక్రమంలో కాంచన పెల్లి గ్రామం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు గ్రామ పెద్దలు. గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి వార్డు నెంబరు ఎడమ రాఘవేందర్ రెడ్డి రేసు కృష్ణారెడ్డి జక్కా వెంకటరెడ్డి అన్నాల రాజిరెడ్డి మన్యం ప్రభాకర్ రెడ్డి కొలిచెలిమి సత్తయ్య గంగారం ఓలయ్య పన్నాల పద్మా రెడ్డి రావి ముకుంద రెడ్డి జక్క రఘుపతి రెడ్డి నిమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏ లక్ష్మణ్ పెద్దింటి మాధవరెడ్డి బద్దం గౌరారెడ్డి పెద్దింటి అంజిరెడ్డి ఐలయ్య రాజు గంగారం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిన్న బిఆర్ఎస్ లోకి నేడు కాంగ్రెస్ లోకి కోఆర్డినేటర్ రాజగౌడ్ ఆధ్వర్యంలో సొంత గూటికి





**ఏప్రిల్ 22 ( సీ కే న్యూస్) చెగుంట :**మంగళవారం నాడు నార్సింగి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కోఆర్డినేటర్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో సొంతా గూటికి చేరుకున్న కండ్లకోయ శ్రీకాంత్ మరికొందరు నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు కార్యకర్తకు ఇష్టం లేకుండా పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు శ్రీకాంత్ మాట్లాడుతూ నాకు ఇష్టం లేకుండా బలవంతంగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పేరని వారు ఆరోపించారు అందుకే నేను కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని మంచి పనులకు ఆకర్షితులై మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందని వారు అన్నారు

ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, నార్సింగి పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాచి, ఫిషర్ మాన్ మండలాధ్యక్షుడు సుధాకర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ టెలికాం మెంబెర్ రాజేష్, జహీర్, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సాధన మానసికల వికలాంగుల కేంద్రాన్ని తనిఖీ చేసిన జూనియర్ సివిల్ కోర్టు ఎస్.శిరీష

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :-** మెరుగైన సౌకర్యాలు అందించాలి మండల లీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో గల సాధన మానసికల వికలాంగుల ఆశ్రమం ను రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శిరీష ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ వికలాంగులకు కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు, వసతులు, సదుపాయాలపై ఆరా తీసి పరిశీలించారు. అనంతరం అక్కడ రిజిస్టర్లు, డాక్యుమెంట్లు పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలు బత్తుల గణేష్ కానుగంటి శ్రీశైలం ఆశ్రమ ఇంచార్జ్ లు మీనాక్షి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన గ్రీన్ భద్రాద్రి సభ్యులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 22,**ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు భద్రాచలం జీవన్ హస్పిటల్ మరియు శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ముందు కుండీలలో పైకస్ పాండా గోల్డ్ మొక్కలు నాటటం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానవ మనుగడకు ఆధారమైన పుడమి ఋణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిదని, విరివిగా మొక్కలు నాటటం, ప్లాస్టిక్ నిషేధం, ఇంటికో ఇంకుడు గుంట వంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు తమ విధిగా చేపట్టాలని, అప్పుడే వాతావరణ అసమతుల్యత సమస్య నుండి బయట పడతామాని, మనం మనకి, భవిష్యత్తు తరం వారికి ఇచ్చే విలువైన సంపద ఇదే అని, గ్రీన్ భద్రాద్రి నిరంతరం ఇదే లక్ష్యం తో ముందుకు వెత్తుందని, ప్రతి ఒక్కరు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తదుపరి సభ్యులచేత ప్రమాణం చేయించారు.



ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు లయన్ యేగి సూర్య నారాయణ, అధ్యక్షులు పర్యావరణ ప్రేమికుడు హరితమిత్ర లయన్ డా.గోళ్ళ భూపతిరావు, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, చల్లగుళ్ళ నాగేశ్వరావు, డా. కృష్ణ ప్రసాద్, డా. స్పందన, వెంకటేశ్వర్లు, డిఆర్ఓ శోభన్, రాణి మరియు జీవన్ హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు .

# చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో గ్రామాలకు, నిధులు



**ఏప్రిల్ 22 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు, 8 లక్షల రూపాయలు ఇబ్రహీంపూర్ గ్రామానికి మరియు కిష్టాపూర్ గ్రామానికి 10 లక్షలు రూపాయల సిసి రోడ్లకు నిధులు ఇవ్వడం జరిగింది. సిసి రోడ్ల పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన అద్యక్షులు సాయి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,కన్యరం కౌంశెట్టి సతీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, సంతోష్ యాదవ్, బోనాల గ్రామ అద్యక్షులు రమేష్, తదిరులు పాల్గొన్నారు.

# అనుమతి ఒకచోట.. తవ్వకాలు మరోచోట...



ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఇసుక మాఫియా...

మైనింగ్ ఆదాయానికి గండి...

**పెబ్బేరు ఏప్రిల్22 (సి కే న్యూస్)**అనుమతి ఒక చోట ఉంటే మరొక చోట నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 6 ట్రాక్టర్లను పెబ్బేరు తహసీల్దారు లక్ష్మి మంగళవారం సాయంత్రం పట్టుకున్నారు. గతంలో రాంపూర్ వద్ద అక్రమంగా నిల్వ చేసిన దంపులను సీజ్ చేసి వేలం నిర్వహించగా వనపర్తికి చెందిన ఓ వ్యక్తికి దానిని దక్కించుకున్నారు. అయితే ఆ వ్యక్తి మత్రమే ఆ దంపుల్లోని ఇసుకను ఇతర చోట్లకు తరలించేందుకు అనుమతి ఉంది.కాని కొందరు ఆ దంపుల ఇసుకను తరలిస్తున్నామని చెప్పి రాంపూర్ వద్ద వాగు నుంచి ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లలో నింపుకొని తరలిస్తున్నారు.ఈ అనుమతులను ఆసరాగా చేసుకుని ఇసుక మాఫియా అక్రమార్కులు అనుమతి ఇచ్చిన చోట కాకుండా వేరే చోట తవ్వకాలు జరుపుతూ రూ.లక్షల్లో విలువ చేసే ఇసుకను గుట్టుగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి ఒకచోట, తవ్వకాలు మరోచోట చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

దీనిపై పక్కా సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ లక్ష్మీ, డీటీ, ఆర్ ఐలు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పెబ్బేరు తహసీల్దార్ ఆఫీసుకు తరలించారు. విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని తహసీల్దర్ లక్ష్మీ తెలిపారు.

మైనింగ్ ఆదాయానికి గండి...

ఇసుక అక్రమ రవాణాతో మైనింగ్ శాఖ లక్షల రూపాయలు నష్టపోతున్నా అధికారులు నోరు మెదపకపోవడం వెనుక అంతర్యమేమిటో బోధపడడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శ్యాండ్ టాక్సీ వాహనాలు నడపవల్సి ఉంటుంది.ఇసుక ఎవరికి అవసరం ఉంటే వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని తహసీల్దార్ ద్వారా అనుమతి పొందాలి.అనుమతి పొందిన పత్రంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న అధికారికి అనుమతి పత్రం చూపించి ఇసుకను ట్రాక్టర్లలో తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం పెబ్బేరు మండలంలోని రాంపూర్ వద్ద ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ వద్ద భిన్నమైన పరిస్థితి కన్పిస్తోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎవరికి వారు ఇసుకను అక్రమంగా కొల్లగొట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ పనులకు ఇసుక అవసరం ఉన్న సందర్భంలో ప్రభుత్వం వాడుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఇదే ఇసుక దోపిడీ దారులకు వరంగా మారింది. దీనిని సాకుగా చూపి రాత్రి పగలు తేడా లేకుండా తోడేళ్లలా ఇసుకను తోడేస్తున్నారు. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే

# పెద్దమ్మ గుడి పాలక మండలి ప్రమాణ స్వీకారం లో ఉద్రిక్తత..

## కిరోసిన్ పోసుకుని ఇద్దరు యువకులు ఆత్మ హత్య యత్నం..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 22..** పాల్వంచ పెద్దమ్మతల్లి గుడిపాలక మండలి ప్రమాణ స్వీకారం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది... ప్రమాణ స్వీకారాన్ని వద్దంటూ అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు., భద్రాద్రి జిల్లా పాల్వంచ మండల పరిధిలో జగన్నాధపురం లో ఉన్న పెద్దమ్మ తల్లి గుడికి ఇటీవల కొత్త పాలక మండలి నియమించారు.. జిల్లాలో ఇద్దరు మంత్రులు చేరో కమిటీని వేసుకున్నారు.. ఈ కమిటీలు స్థానికేతరుడికి పెద్దమ్మ గుడి చైర్మన్ పదవిని కట్టబెట్టడం తో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.. గతంలో ప్రమాణస్వీకారం జరిగే సమయంలో కూడా యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు పాల్పడే క్రమంలో ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేశారు.. మళ్లీ అదే కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించే ప్రయత్నం చేయటంతో ప్రమాణ స్వీకారం వద్ద యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.. పోలీసు బందోబస్తు నడుమ ప్రమాణ స్వీకారం జరిపించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.. కాంగ్రెస్ లోనే రెండు వర్గాలు ఉండటంతో ఈ వ్యవహారం రచ్చకెక్కింది..



# సింగరేణి - ఆర్ వి ఎన్ ఎల్ ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి నిదర్శనం.

- రాష్ట్రాల పరస్పర సహకారంతో ఇంధన రంగంలో విప్లవం.
- వచ్చే నెల 2వ వారంలో సింగరేణి థర్మల్ ప్లాంట్కు శంకుస్థాపన.
- రాజస్థాన్ తో ఒప్పందంలో భాగంగా ఏర్పాట్లు
- త్వరలో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు, ఎండీ నియామకం పూర్తి.
- రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ తో భేటీ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 22,**దేశంలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అత్యంత కీలకమని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ మధ్య ఇటీవల జరిగిన 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ఒప్పందమే గొప్ప నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. తెలంగాణ- రాజస్థాన్ మధ్య గతంలో చేసుకున్న సోలార్, థర్మల్ విద్యుత్ ఒప్పందాలను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ హీరాలాల్ నగర్ తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మంగళవారం సాయంత్రం భేటీ అయ్యారు. తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి గొప్ప నిదర్శనమని పేర్కొంటూ దీన్ని వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లేలా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ముఖ్యంగా ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పనున్న 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లలో ఒకటైన సింగరేణి 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణపు పనుల కు వచ్చే నెల రెండో వారంలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బీహెచ్ ఈ ఎల్కు అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఇరు కంపెనీలు సంయుక్త భాగస్వామ్య కంపెనీని నెలకొల్పడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

అలాగే రాజస్థాన్ లో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల కోసం భూ పరిశీలన ఒక సారి పూర్తయిందని, మరో సారి అధికారుల బృందం అక్కడికి వెళ్లి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇరు రాష్ట్రాల్లోని భౌగోళిక పరిస్థితులను గొప్ప అవకాశంగా మార్చుకోవడానికి చేసుకున్న ఈ ఒప్పందంలో పేర్కొన్న విధంగా విద్యుత్ ప్లాంట్లను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయడం ద్వారా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో హరిత ఇంధన ఉత్పత్తి దిశగా కీలకమైన నిర్ణయాలు తీసుకుంటోందని, 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రస్తావించారు.

ఇరు రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుపై మంచి పురోగతి ఉండటంపై రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ఒప్పందం అమలులో భాగంగా ఆర్ వి యూ ఎన్ ఎల్ నుంచి కూడా సమన్వయ అధికారులను నియమించినట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్లు, రాజస్థాన్ ఆర్ వి యూ ఎన్ ఎల్ చీఫ్ ఇంజినీర్ వి.పి , ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు.

- పాల్గొన్న రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 2 2.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అవగాహన సదస్సు ను మండల కేంద్రంలో నిర్వహించినారు.

ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, నకిరేకల్ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిపి మరియు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఎమ్మార్వో ఎండిఓ పాల్గొని ప్రారంభించి, భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా, మరియు ధరణి చట్టానికి మరియు భూభారతి చట్టానికి ఈ రెండిటికి తేడాను ప్రజల కు అన్ని విధాలుగా వివరాలు తెలియజేసినారు. సదస్సులో పాల్గొన కొందరి రైతులతోటి కూడా మీడియా ద్వారా మాట్లాడించినారు, వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వోకు మంత్రిగారు సభాముఖంగా తెలిపినారు,

ఈ కార్యక్రమంలో కాంచన పెల్లి గ్రామం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు గ్రామ పెద్దలు. గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి వార్డు నెంబరు ఎడమ రాఘవేందర్ రెడ్డి రేసు కృష్ణారెడ్డి జక్కా వెంకటరెడ్డి అన్నాల రాజిరెడ్డి మన్యం ప్రభాకర్ రెడ్డి కొలిచెలిమి సత్తయ్య గంగారం ఓలయ్య పన్నాల పద్మా రెడ్డి రావి ముకుంద రెడ్డి జక్క రఘుపతి రెడ్డి నిమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏ లక్ష్మణ్ పెద్దింటి మాధవరెడ్డి బద్దం గౌరారెడ్డి పెద్దింటి అంజిరెడ్డి ఐలయ్య రాజు గంగారం అంజయ్య మరియు అన్ని ప్రభుత్వ అధికారుల నుండి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

# భారత రాష్ట్ర సమితి 25వ వసంతాల వేడుక జయప్రదం ఆత్మకూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరము గడుస్తున్న చెప్పుకోవడానికి ఏం చేసిందో ఏ పథకాలు పూర్తి చేసిందో ఏ ప్రాజెక్టు కట్టారు ఏ పథకం పూర్తిస్థాయిలో అమలు చేశారో చెప్పాలన్నారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 27న వరంగల్ లో నిర్వహించే సభకు సమయానికి చేరుకొని ఆత్మకూరు ఎం మండలం గ్యాలరీలో ముందు వరుసలో ఉండాలన్నారు బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సులు పెట్టాం అంటున్నారు ఆర్డినర్ బస్సులను సూపర్ డీలక్స్ గా మార్చి పల్లె వెలుగు బస్సులు తగ్గించారు ఉచిత బస్సు లంటూ ఎక్కితే మహిళలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నాం అంటూ ఊరుకో ఒక ఇంట సహపంక్తి భోజనాలు చేస్తున్నారు కా లయాపన చేస్తున్నారు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి వారి ఇంటిలో భోజనాలు చేసి రావాలన్నారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సాగునీరు వదిలినాము అని చెప్పుకుంటున్నారు అది ఏ ప్రభుత్వంలో హాయంలో అయ్యిందో గుర్తు చేసుకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాంలో ప్రజలు గందరగోళంలో అనేక ఇబ్బందులతో ఉన్నారు మళ్లీ అధికారంలోకి రాబోయే ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ వస్తుందన్నారు,బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిసు చందర్ గౌడ్,యాస ఇంద్రారెడ్డి,ప్రతి కంఠం పూర్ణచంద్ర రాజు,కోరె బిక్షపతి, గడ్డమీది రవీందర్ గౌడ్, ఘనగాని మల్లేష్ గౌడ్,బీసు ధనలక్ష్మి చందర్గౌడ్,మాజీ ఎంపీటీసీలు యాస కవిత ఇంద్రారెడ్డి,పల్లెర్ల సత్యనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, లగ్గాని రమేష్ గౌడ్, కోల సత్తయ్య,రామ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్, మామిడి శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి,ప్రతి కంఠం శాంతన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం వచ్చే లోపు పనులు పూర్తి చేయాలి : మున్సిపాల్ కమిషనర్



సి కె న్యూస్ ప్రతినిధి:రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాదేశిక సమస్యల పరిష్కారానికి నగర మున్సిపాలిటీ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో లకారం ప్రాంతంలోని బ్రిడ్జి నుండి మసీదు వరకు ఉన్న ప్రధాన కాలువను శుభ్రపరిచి మరియు వెడల్పు చేసే పనులను మున్సిపల్ కమిషనర్ స్వయంగా సందర్శించి, ఇప్పటివరకు జరిగిన పనులను సమీక్షించారు.

"వర్షాకాలంలో నగర ప్రజలు ఇబ్బందులు లేకుండా అన్ని ప్రాంతాల్లోని మురుగు కాలువలు, డ్రైనేజి వ్యవస్థను ముందుగానే పరిశుభ్రం చేయడం ద్వారా వరదల ప్రభావం లేకుండా చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు. లకారం ప్రాంతంలో ప్రధాన కాలువ వెడల్పు చేయడం ద్వారా నీటి ప్రవాహం సులభంగా జరిగే అవకాశముందని, ఇది స్థానికుల ఆరోగ్యానికి మరియు సురక్షిత నివాసాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులు, హాజరై పనుల పురోగతిపై కమిషనర్‌కు వివరాలు అందించారు.

# రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం... జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

- భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం
- ముదిగొండ మండల కేంద్రంలో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన జిల్లా రెవెన్యూ అధికారిణి




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ముదిగొండ, ఏప్రిల్- 22:రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారిణి, ముదిగొండ మండల కేంద్రంలోని నవతేజ ఫంక్షన్ హాల్లో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు.

భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టం లో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు.

సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.

జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు . అంతేకాక ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

కార్యక్రమంలో ఎస్డీసి, నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి, భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.

భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భజలాల రీచార్జ్‌కు సహకారం

సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని వార్డ్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాలపై వారికి వివరిస్తూ ప్రతి ఇంటి వద్ద, ప్రతి కమర్షియల్ భవనాల వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటును తప్పనిసరిగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

వార్డ్ ఆఫీసర్లు తమ తమ డివిజన్లలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఎవరికెవరికీ ఇంకా గుంతలు లేవో గుర్తించి వారికి అవగాహన కల్పించాలని . ఈ గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపరచవచ్చని తెలియజేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం. 350 (తేదీ: 9-6-2000) ప్రకారం, 100 చదరపు మీటర్ల కంటే ఎక్కువ స్థలాల్లోని భవనాలకు ఇండకుడు గుంతలు తప్పనిసరి. ఈ గుంతల కొలతలు సుమారు 1.2 మీ %ఇ% 1.2 మీ %ఇ% 2.5 మీటర్ల లోతుగా ఉండాలి. 50% భాగం 40 మిమీ గ్రావెల్‌తో, తదుపరి 20% భాగం 20 మిమీ గ్రావెల్‌తో, మరో 20% భాగం 10 మిమీ గ్రావెల్‌తో నింపాలి. చివరిగా, పైభాగంలో 10% భూమితో నింపి విత్తనం వేసేందుకు ఉపయోగించవచ్చు.



నిర్మాణ సమయంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి. భవిష్యత్తులో నీటి కొరత నివారణకు ఈ గుంతలు ఒక శాశ్వత పరిష్కారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఇంటి యజమాని దీనిని తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని వివరించడం జరిగిందన్నారు

# జిల్లాలో విస్తృతంగా పర్యటించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, డా.బి.కళావతి బాయి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం, జిల్లా ప్రధాన ఆసుపత్రి, శ్రీ చైతన్య కళాశాల (%ా.జ.×.ు%. పొన్నెకల్ ), ఆరోగ్య ఉప కేంద్రం, గొల్లగూడెం లను క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవల పర్యవేక్షణలో భాగంగా పర్యటించారు. డి.ఎం. హెచ్. ఓ. తో పాటు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.చందునాయక్ కార్యక్రమాల్ని పర్యవేక్షణ చేశారు. జిల్లాలో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో డ్రాప్ అవుట్, లెఫ్ట్ అవుట్ పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో పిల్లలు కు టీకాలు వేస్తున్న పిల్లలను పరిశీలించారు. ప్రభుత్వ టి.బి. ఆసుపత్రిని సంధర్శించి ఓ.పి.సేవలు, లాబోరేటరీ సేవలు, పేషంట్ల రిజిస్టర్ చెక్ చేశారు. ఇన్ పేషంట్లను కలిసి వారి ఆరోగ్యపరిస్థితిని పరీక్షించారు. డాక్టర్లు చెప్పిన ప్రకారం మందులు జాగ్రత్తగా వాడాలని, ఈ మందులతో టి.బి. పూర్తిగా తగ్గిపోతుందని, మంచి పోషకాహారం తీసుకోవాలని, నిరాశ నిస్పృహ చెందకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, కోలుకొని ఇంటికి వెళ్లాక మద్యం, స్మోకింగ్ మొదలైన చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేషంట్లలకు తెలిపారు. టి.బి.నియంత్రణ కేంద్రంలో పేషంట్లకు అందిస్తున్న సేవలు, సిబ్బంది వివరాలు జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా. వరికూటి సుబ్బారావు ను అడిగి తెలుసుకున్నారు. టి.బి. సూపర్వైజర్లు అవుట్ పేషంట్ల ఇంటికి వెళ్లి మందులు (డోస్) క్రమం తప్పకుండా సరిగ్గా వాడుతున్నారా? లేదా? పరిశీలించాలని, వారు సరైన ఆహారం తీసుకునేలా ప్రోత్సాహించాలని, వారికి హెల్త్ ఎడుకేషన్ చేయాలనీ, టి.బి.పేషంట్లకు ప్రభుత్వం అందిస్తున్న పోషణ పారితోషికం సరిగ్గా అందుతున్నాయా, లేవా విషయాలు పరిశీలించాలని తెలిపారు. ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో వున్నా తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ ను, పి.పి.యూనిట్ లను ఆకస్మికంగా పర్యవేక్షించారు.మెడికల్ సూపరింటెండ్ డా.ఎల్.కిరణ్, పాతలాజిస్ట్ డా.సందీప్ లతో కలిసి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు.

శ్రీ చైతన్య ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నోలోజి ఇంజనీరింగ్ కళాశాలలో జరగబోయే కళాశాల ఫెస్ట్ కు సన్నద్ధంగా ఈరోజు కళాశాల విద్యార్థులచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, దాదాపు 61 మంది విద్యార్థులు రక్తదానం చేయగా 61 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.మురళి కృష్ణ, డా.వి.సుదర్శన్, కో-ఆర్డినేటర్ ఎం. శ్రీకుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. గొల్ల గూడెం లోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి సందర్శించారు. ఆర్.బి.ఎస్.కే. టీం డాక్టర్ రాంకృష్ణ ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ అబ్దుల్ అలీం దాదాపు 30 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా మెంటల్లీ రిటార్డెడ్ సమస్య వున్న ఒక్కరికి రేపు ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్లి చూపిస్తారని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి, ఖమ్మం.

# పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- సదరం క్యాంపు ల నిర్వహణ చేపట్టాలి
- వితంతు పెన్షన్ల పై చర్యలు వెంటనే చేపట్టాలి
- ఇందిర మహిళా డెయిరీపై, సదరం క్యాంపులు, వితంతు పెన్షన్ల పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -22:పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, సదరం క్యాంపు ల నిర్వహణ, వితంతు పెన్షనులపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున, పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాల దిగుబడి ఎక్కువగా ఇచ్చే గేదెలను ఎంపికచేయాలన్నారు. యూనిట్లను అధికారులు తనిఖీలు చేస్తూండాలన్నారు. వెటర్నరీ డాక్టర్ సేవలు ఇందిరమ్మ డెయిరీ కి అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పశుగ్రాసం కు చర్యలు చేపట్టాలన్నారు. యూనిట్లు ఒక్కటి డైవర్ట్ కాకుండా పటిష్ట తీసుకోవాలన్నారు. మండల కేంద్రాలలో బి.ఎం.యూ.ల ఏర్పాటుకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.కంటెయినర్ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. దివ్యా%శీ%గుల ధ్రువీకరణ నిమిత్తం చేపట్టే సదరం క్యాంపులు రెగ్యులర్ గా చేపట్టాలన్నారు. సదరం క్యాంపుల వద్ద సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. వితంతు పెన్షన్ల విషయమై దరఖాస్తు అందగానే చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

- ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం చెన్నారం, అజయ్ తాండ, భైరవునిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన నోడల్ అధికారిణి



సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి :భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం చెన్నారం, అజయ్ తాండ, భైరవునిపల్లి గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు.

చెన్నారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 54, అజయ్ తాండ గ్రామానికి సంబంధించి 4, భైరవునిపల్లి గ్రామానికి సంబంధించి 82 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక.....

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి**

**భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి**

**ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ ఫీజులో 25శాతం రాయితీ గడువు పొడిగింపు ఉండదు**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్. పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -22:** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.

గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.

ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి అన్నారు.

వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.

ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడతలలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.

భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.

4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25శాతం రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఇప్పటివరకు 6 మండలాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికయిన నేలకొండపల్లి మండలంలో 32 గ్రామాలకు గాను ఇప్పటి వరకు 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, 1079 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో మేజర్ గా సాదా బైనామాల దరఖాస్తులు 508 ఉన్నట్లు కలెక్టర్ అన్నారు.

జిల్లాలో 10 నుండి 15 శాతం మిస్ మ్యాచ్ సర్వే నెంబర్లు ఉన్నట్లు, సర్వే చేపడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి-కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం లభిస్తుంది..




- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు**
- **రఘునాధపాలెం రైతు వేదికలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్- 22**
ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాధపాలెం గ్రామ రైతువేదికలో రఘునాధపాలెం మండలానికి సంబంధించి భూ భారతి -కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే, తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే, కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి, సమగ్ర విచారణ చేపట్టి, నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి, సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం, విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు.

కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు.

రాష్ట్రం అంతటికీ ఒకేలా కాకుండా, విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, కౌలు కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని, కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చున్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు, ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డు ను మార్పుల కనుగుణంగా అప్ డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డులో ఉన్న తప్పులకు, సమస్యలకు సవరణలకై, చట్టం వచ్చిన సంవత్సరం లోపు అనగా 13 ఏప్రిల్, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులకు విచారణ జరిపి 60 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారన్నారు. అన్ని సమస్యలపై సివిల్ కోర్టులకు వెళ్లకుండా, రెవెన్యూ కోర్టులలో పరిష్కారం కై చట్టంలో అవకాశముందన్నారు. ఆబాది, నాన్ అగ్రికల్చర్ భూములకు ప్రత్యేక పోర్టల్ ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని అదనపు కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్ధ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి....

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **కలెక్టర్ గా నేను రైతుల పక్షం.. అన్నదాతకు నష్టం కల్గితే సహించేది లేదు**
- **మిల్లరు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టవద్దులి**
- **రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలిలి**
- **ముదిగొండ మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ముదిగొండ ఏప్రిల్- 22:** కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలంలో పర్యటించారు. మేడేపల్లి గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి సమక్షంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లలకు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సరే రైతుల పంటల కొనుగోలు కాలయాపనపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, లోడ్లు ఎత్తటం లేదని, తాలు పేరున 5 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ 16:38 రకం ధాన్యాన్ని తీసుకోవడం లేదని ఇవి దొడ్డు రకం బియ్యం అని అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే తాము పంట వేశామని ఇప్పుడు ఇలా అనటం ఏమిటని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వెంటనే సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగొలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మిల్లర్లు సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అన్నారు. సన్న వడ్ల క్రింద ధాన్యాన్ని పరిగణించకపోతే తమకు బోనస్ రాదని రైతులు తెలపగా, అన్ని విషయాలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే ఆయా మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్ఫాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.

తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, మండల వ్యవసాయ అధికారి వేణు, ఆర్ఐ వహీద, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీని మంత్రులను విమర్శించే స్థాయి మీది కాదు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

- **పదేళ్ల మోసపూరిత హామీలతో అధికారం చలాయించి ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి అనేక కుంభకోణాల్లో ఉండి ఈనాడు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు: నగర మేయర్ పునుకోళ్ల నీరజ**




**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పత్రిక పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ పత్రికా సమావేశంలో ముఖ్య ఉద్దేశం నిన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఖమ్మం విచ్చేసి ఖమ్మం అభివృద్ధి పై ఖమ్మం మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే విరమించుకోవాలని లేని పక్షాన మీపై మహిళా కాంగ్రెస్ దీటుగా స్పందిస్తుందని తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీని మీ పదేళ్ల అధికారంలో ఉండి ఏ ఒక్క పని ఏ ఒక్క హామీని నెరవేర్చని మీరు ఈరోజు తైతక్క మాటలు మాట్లాడుతూ కాలం ఎల్లపుచ్చుకుంటున్నారు మీరు, మీ పార్టీ ఎమ్మెల్యేలు మీ మాజీ మంత్రులు మీ మాజీ ఎమ్మెల్యేలు ఏ ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు మీరు పదేళ్లు రాజబోగాలు అనుభవించే ఈనాడు రాష్ట్రాన్ని అభాసు పాలు చేసి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని దేవాలయం మల్ల ఖమ్మం వచ్చి కలబొల్లి మాటలు చెప్పి ప్రజలను మాయపుచ్చాలనుకుంటే చూస్తూ ఊరుకోమని మీకు ఆ్రలెడీ బుద్ధి చెప్పామని ఇలాంటి వ్యవహారాలు మానుకుంటే మంచిదని సభ ముఖంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ అధ్యక్షురాలు సుగుణ 24వ డివిజన్ అధ్యక్షురాలు భార్గవి 39వ డివిజన్ అధ్యక్షురాలు చంద్రిక మహిళా కాంగ్రెస్ నాయకులు రాయల కృష్ణవేణి, గుంటి భవాని, బలుసు లక్ష్మి, నసీమా, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.....

## యెండూరు సీత దంపతులకు ఘన సన్మానం



**అమలాపురం సీకే న్యూస్ ప్రతినిధి:**అమలాపురంలో ప్రముఖ సాహితీ సంస్థ కోనసీమ రచయితల సంఘం ( రిజిస్టర్) మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు యెండూరు సీత, యెం డూరి సత్యనారాయణ (చంటి )దంపతులను కోనసీమ రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి. వి.వి. సత్యనారాయణ, కార్యదర్శి డాక్టర్ నల్లా నరసింహమూర్తి మంగళవారం యెండూ రి ఎన్క్లేవ్ లో ఘనంగా సన్మానించారు. సేవా కార్యక్రమాలే కాకుండా సాహితీ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటున్న శ్రీమతి యెండూరు సీత దంపతులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బుర్రకథ కళాకారుడు కదలి సత్యనారాయణ, సంస్థ ఉపాధ్యక్షులు కదలి రామకృష్ణారావు, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ పాల్గొన్నారు.

## దరిత్రీ దినోత్సవ స్పెషల్ స్టోరీ

- ఈ వేస్ట్ తగ్గించేందుకు 18 ఏళ్ల క్రితమే బీజం వేసిన రావికమతం ఎండిఓ వెంకన్న బాబు
- 2008లోనే తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం




**చోడవరం సీకే న్యూస్ ప్రతినిధి**అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ పరిధిలోని రావికమతం మండల ఎంపీడీఓ గా పనిచేస్తున్న వెంకన్న బాబు.పర్యావరణ పరిరక్షణ కై తన వంతు కృషి చేస్తూ...యువత కు మార్గదర్శం గా నిలుస్తున్నారు.

స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "ఈవేస్ట్" ను రీసైక్లింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించిన విషయం తెలిసిందే.ఈ వేస్ట్ వలన భూగర్భ జలాలు విషతుల్యమవుతాయని ముందే గుర్తించి తన శాఖ లో 18 ఏళ్ల క్రితమే పలు సంస్కరణలు తీసుకు వచ్చానని ప్రస్తుత రావికమతం ఎండిఓ కె..వెంకన్న బాబు గుర్తు చేశారు.

2008లో నాతవరం పంచాయతీ విస్తరణ అధికారిగా పనిచేసిన కాలములో ఈ వేస్ట్ తగ్గించేందుకు తన శాఖలో బీజం వేశామన్నారు.. పంచాయతీ పరిధిలో వీధిలైట్లు కు ఫిల్మెంట్ స్థానంలో సి ఎఫ్ ఎల్ బల్బులు ఉపయోగించడం వలన విద్యుత్ ఆదాతో పాటు ఈ వేస్ట్ కూడా తగ్గుతుందని గుర్తించి పంచాయతీ పరిధిలో వీధిలైట్లకు సి ఎఫ్ ఎల్ బల్బులు అమర్చారు. నిరంతరంగా వెలుగుతున్న బల్బుల ఫిల్మెంట్ క్రమేపి వేడెక్కి ఫిల్మెంట్ రాలిపోయి బల్బు దీనివలన విద్యుత్ ఆదాతో పాటు బల్బుల వ్యర్థాలు కూడా తక్కువ అయ్యాయని గుర్తించి 2008లో తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో తన పేరు నమోదు చేసిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ వేస్ట్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలలో తూచా తప్పకుండా పాటించి కొత్త మార్గాలు అన్వేషించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఆచరణ లో మేటి ఈ అధికారి...

గ్లోబల్ వార్మింగ్ ను తగించడానికి తన వంతు గా సాధ్యమైనంత పర్యావరణ హిత వస్తువులు తాను వినియోగిస్తూ తన తోటి వారిని కూడా ప్రోత్సహిస్తూ ఆదర్శం గా నిలుస్తున్నారు.

తాను వాడిన పాత బట్టలతో చేతి సంచి తయారు చేసుకుని వాడుతారు, అదేవిధంగా బెల్ట్ బదులు పాత బట్టల నుండి క్లాత్ బెల్ట్ నే వాడతారు... అధికారిననే దర్పం ఏ మాత్రం లేకుండా అధికారిక కార్యక్రమాలకు కూడా ఇదేవిధంగా వెళుతూ పలువురికి వీటి ఆవశ్యకత ను తెలియజేస్తూ వుంటారు...

తన తోటి వారంతా అడవి రాముడు అంటూ ఎగతాలిగా మాట్లాడుకున్నా పట్టించుకోనని తెలిపారు.

తాను తన ఇంటిలో కనీసం ఏసీ కూడా వాడనని, తన మండల పరిధిలో అందరికీ ఏకో ఫ్రెండ్లీ వస్తువులే వాడాలని చెబుతానని భవిష్యత్ తరాలకు మనమిచ్చే బహుమతి సాధ్యమైనంత పర్యావరణ హితం చేయాలని తెలిపారు...

## నల్లమట్టిపాలెంలో మంచి నీటి సమస్య పరిష్కారం చేయాలి



**నక్కపల్లియ సీకే న్యూస్ ప్రతినిధి**నక్కపల్లిమండల ంబుచ్చిరాజుపేట పంచాయతీ, నల్లమట్టిపాలెంలో గ్రామంలో మంచి నీరు లేక దళితులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు, గొట్టివాడ నుండి పైపులైన్ ద్వారా వస్తున్న మంచి నీరు కూడా వారానికో, రెండు వారాలలో ఒక సారి మాత్రమే వస్తుంది,ఆ వస్తున పైప్ లైన్లు కూడా వాటర్ ట్యాప్ లు లేక ప్లాస్టిక్ పైపులు పెట్టి నీరు పట్టుకోవాల్సిన పరిస్థితి.

జలజీవన్ మిషన్ గ్రామ గ్రామాన రక్షిత మంచినీరు సౌకర్యం కల్పిస్తామని ప్రకటించిన ప్రభుత్వం నల్లమట్టిపాలెంలో అసలు పైపు లైన్ కూడా వేయలేదు.

నల్లమట్టిపాలెంలో దళితులు పట్ల అధికారులు తీవ్రంగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

వారాలు, నెలలు తరబడి మంచి నీరు లేక దళితులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు స్పందించకపోవడం అత్యంత దారుణమన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ పాల్గొన్నారు

# సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం

**మన సత్తుపల్లి మన మట్ట ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్**

**సికె న్యూస్ ప్రతినిధి** సత్తుపల్లి పట్నం టెక్నో వోకేషనల్ జూనియర్ కళాశాలలో మన సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ 45 రోజుల కోర్సును రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించడం జరిగింది.... ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో ఇంగ్లీష్ అనేది చాలా ప్రాముఖ్యమైనది, దీని ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా స్థిరపటానికి, ఇంగ్లీష్ అనేది చదువులకు పునాది లాంటిది సత్తుపల్లి నియోజకవర్గ లో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులను ఈ చక్కని అవకాశాన్ని ఉపయోగించుకొని సెలవల్లో ఇంటిదగ్గర ఎండల్లో ఉండకుండా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ముందుకు సాగాలని కోరుతున్నారు... ఈ యొక్క ఉచిత కోచింగ్ చూసుకుంటున్న జొన్నలగడ్డ రాజు మరియు వారి బృందానికి అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులకు ఎక్కడ రాజీ లేకుండా సెలవులు ఇంగ్లీష్ పై వాళ్ళు పట్టు వచ్చేలా చేయాలని తెలియజేశారు.... ఈ సందర్భంగా జొన్నగట్ల రాజు మాట్లాడుతూ 16 సంవత్సరాల ఇంగ్లీష్ పై అనుభవం ఉన్న అధ్యాపకులచే సత్తుపల్లిలో తొమ్మిది గంటల నుంచి 12 గంటల వరకు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ సీనియర్ నాయకులు చల్లగుల నరసరావు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు , దొడ్డ శీను , కళాశాల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి, విజినరీ డైరెక్టర్ ఖమ్మంపాటి రామకృష్ణ, విజినరీ పాల్ సెట్ డైరెక్టర్ జె ఎస్ వి ప్రసాద్, అధ్యాపకులు ఎండీ రేష్మ, రజిత, గోపాలరావు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు




# 27వ డివిజన్ పోషణ పక్షంలో భాగంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే , దేశీయ ఆటవస్తుల ప్రదర్శన కార్యక్రమము




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** 27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే మరియు దేశీయ ఆట వస్తువుల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లోని మూడు అంగన్వాడి స్కూల్ కేంద్రాలలో స్కూల్ టీచర్లు మరియు సిబ్బంది పిల్లల్ని మంచి క్రమశిక్షణతో వారికి చక్కటి ఆటపాటలతో చదువులు నేర్పుతున్న వారందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి , డివిజన్లోని పెద్దలు లాయర్ వేణుగోపాల్ , తాటికొండ రంగారావు , రమా , జవాన్ దుర్గాప్రసాద్ , శంకర్ ,
గర్భిణీ స్త్రీలు , బాలింతలు , అంగన్వాడి స్కూల్ పిల్లలు , ఆయాలు మరియు టీచర్స్ మమత , విజయ లక్ష్మీ , జానీ బేగం పలువురు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .

# కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదం

**మోడీ ప్రభుత్వ అమెరికన్ సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న పాలకులు**

**– లెనిన్ 155వ జయంతి కార్యక్రమంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు**



**సికె న్యూస్ ప్రతినిధి**

**ఖమ్మం, 2025 ఏప్రిల్ 22:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు విమర్శించారు. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవనంలో ప్రథమ సోషలిస్టు వ్యవస్థ స్థాపకుడు అమరజీవి వి.ఐ. లెనిన్ 155వ జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సుదర్శన్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం అధ్యక్షతన జరిగిన లెనిన్ జయంతి సభలో సుదర్శన్ మాట్లాడుతూ ప్రపంచంలో ఒక మనిషిని, వేరొక మనిషి, ఒక జాతిని మరొక జాతి, ఒక దేశాన్ని మరో దేశం దోపిడీ చేయనటువంటి ఒక వ్యవస్థను రూపొందించిన మహనీయుడు లెనిన్ అన్నారు. మార్క్స్, ఏంగెల్స్ రూపొందించినటువంటి ప్రణాళికను ఆర్థిక తత్వశాస్త్రాన్ని ఆచరణలో అమలుపరచిన గొప్ప విప్లవకారుడు లెనిన్ అని అన్నారు. అప్పటి వరకు లేనటువంటి ఒక వ్యవస్థను రూపుదిద్దటమే కాకుండా ఆ వ్యవస్థ ఇతర దేశాలలో కూడా రూపుదిద్దుకొనేందుకు పాటుపడిన వ్యక్తి అని అన్నారు.

పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న సామ్రాజ్యవాద దురహంకార విధానాలకు మద్దతు ఇస్తూ భారత ప్రధాని మోడీ ఆయనను సమర్థిస్తూ వ్యవహరించటం సిగ్గుచేటన్నారు. మన దేశానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు వ్యాన్స్ తో మోడీ దేశానికి నష్టకరమైన రక్షణ ఇంధన మరియు స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయం పాడి పరిశ్రమ తదితర రంగాలలో అవమానకరమైన ఒప్పందాలు చేసుకునే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల జీవితాలతో దురహంకార ట్రంప్ చెలగాటమాడుతుంటే ఇక్కడ మోడీ జె.డి వ్యాన్స్ పిల్లలతో ఆటలాడుకుంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాడని అన్నారు. అలాగే మధ్య భాగంలో ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి ప్రజలపై మారణకాండ కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా దళిత ఆదివాసీ బహుజనులపై హిందూ మతోన్మాద దాడులు పెరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద విధానాలు అనుసరిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను హరించి వేస్తున్నదని విమర్శించారు. ఈ సమయంలో విప్లవ పార్టీల ఐక్యత ఆవశ్యకత ఏర్పడిరదని ఆయన తెలియజేశారు. రష్యా సోషలిస్టు నిర్మాత కామ్రేడ్ లెనిన్ చేసిన పోరాటాలను విజయాలను అధ్యయనం చేయాలని మనదేశంలో కూడా నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం జరిగే పోరాటాలలో పాల్గొనాలని, కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా, వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు నందిపాటి మనోహర్, పారుపల్లి ర%ఖు%ష్నీ, బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, ఎస్.కె.బషీరుద్దీన్, ఎస్.కె.వి.ఎ.మీరాసాహెబ్, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు, కె.దేవేంద్ర, జిల్లా నాయకులు ఆర్.ప్రకాష్, బోడపట్ల రవీందర్, నెల్లూరి వీరబాబు, ఎల్.వెంకటేశ్వరరావు, నన్నక గోవిందరావు, నామా లక్ష్మినారాయణ, ప్రవీణ్, సుధాకర్, సిహెచ్. భద్రం, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.